# మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, సెప్టెంబర్ 22, 2023 పేజీలు :




## ఆచార్య కొండాలక్ష్మన్ బాపూజీ
# సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వరంగల్, కొత్తవాడ జంక్షన్ వద్దనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండాలక్ష్మన్ బాపూజీ సేవలు మరువలేనివని తెలంగాణకు ఎనలేని సేవలను అందించారని తొలి దశ మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం వారు పాటుపడ్డారని ఎమ్మెల్యే అన్నారు. వారి పుట్టుక పద్మశాలీలలో అయినా కూడా వారి జీవితమంతా తెలంగాణ కోసం శ్రమించారని కొండాలక్ష్మన్ బాపూజీ తెలంగాణ ప్రజలు గొప్పగా ఆరాధించే వ్యక్తి అన్నారు. నాడు తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిని వదిలి జలవిహార్ లో ఉన్న తన కార్యాలయాన్ని ఉద్యమం కోసం ఉపయోగించిన మహనీయుడు బాపూజీ అని ఎమ్మెల్యే అన్నారు. యావత్తు తెలంగాణ సమాజం కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క సేవలను గుర్తు ఉంచుకుంటుందని అలాంటి గొప్ప వ్యక్తి యొక్క జయంతిని తెలంగాణ సర్కారు అధికారికంగా నిర్వర్తించడం అభినందనియం గర్వకారణం అన్నారు. బాపూజీ యొక్క సేవలను మరింత విస్తృతంగా ప్రచారం చేస్తూ వారిని మరింత గొప్పగా గౌరవించుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, పద్మశాలి పెద్దలు యెలుగం శ్రీనివాస్, చిప్ప వెంకటేశ్వర్లు, మదనయ్య ఇతర పెద్దలు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు హాజరయ్యారు.



## ఇండిగ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు-2023కు
# బల్దియా ఎంపిక

- వర్చువల్ గా నేడు అందజేయనున్న ఇండిగ్లోబల్ ఎక్సలెన్స్ సంస్థ
- అవార్డ్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మేయర్



**జిడబ్ల్యూఎంసీ, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** ఇండిగ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు-2023 కు బల్దియా ఎంపికైనట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా సమాచారం అందజేస్తూ ఈనెల 22, 23 (శుక్ర,శని) తేదీలలో వర్చువల్ గా ఢిల్లీ నుండి సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశాలు ముగిసిన అనంతరం అవార్డ్ ను వర్చువల్ గా అందజేయడం జరుగుతుందని సంస్థ ప్రతినిదులు తెలిపారు. నగరం పరిధి లోని అమ్మవారిపేటలోని మల బురద ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టిపి) శానిటేషన్ రిసోర్స్ పార్క్‌ను అభివృద్ధి చేసినందుకు ఇండిగ్లోబల్ సంస్థ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలియజేస్తూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు అభినందనలు తెలియజేయడం తోపాటు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జిడబ్ల్యుఎంసీ చూపిన అంకితభావం గొప్ప విజయమని విశ్వసిస్తూ అవార్డ్ ఎంపికకు అర్హమైనదిగా పేర్కొంది. అవార్డు, సర్టిఫికేట్ వారం లోగా పంపడం జరుగుతుందని ఆ సంస్థ స్పష్టం చేసింది. మేయర్ వాయిస్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఇండిగ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయం, బల్దియా కు అవార్డ్ దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూన్నాను. ఇట్టి అవార్డ్ సాధించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, పురపాలక శాఖ మంత్రి ఆలోచన సహకరించిన జిల్లా మంత్రివర్యులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ల కృషి చేసిన కమిషనర్, అధికారులకు అభినందనలు ఇది శ్రమకు దక్కిన గౌరవం, దేశంలో ఎక్కడా లేని విధంగా 3 ఏళ్ల క్రితమే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమ్మవారిపేటలో ఎఫ్ఎస్‌టిపి ని ఏర్పాటు చేసి మలాన్ని శుద్ధిపరచుటకు ఆధ్యాత్మిక విధానాలను అమలు చేసి ఎరువుగా మార్చడం వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు లభించింది. ఇటీవల బంగ్లాదేశ్ మాల్దీవ్స్ శ్రీలంక, నేపాల్ దేశాల మేయర్లు, ప్రజాప్రతినిధులు, గ్రేటర్ వరంగల్ ను సందర్శించి అమలు చేస్తున్న అత్యాధునిక పారిశుద్ధ్య విధానాలను పరిశీలించి తమ తమ పట్టణాలలో వీటిని అమలు చేస్తామని అన్నారు. మరో 150 సామర్థ్యం గల ఎఫ్ఎస్‌టిపి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా మంత్రివర్యులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ ను స్వచ్ఛ వరంగల్ గా తీర్చిదిద్దడం జరుగుతుంది.

# రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదు

- రుణమాఫీకి సంబంధించిన సమావేశంలో బ్యాంకు వ్యవసాయ అధికారులకు సూచన
- కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య





**జనగామ, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి :** రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ బ్యాంకు అధికారులు చొరవ తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. జనగామ కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన రైతు రుణమాఫీ ల సమావేశంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రైతు రుణమాఫీ పొందే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వారి వారి ఖాతాలో రుణమాఫీ పడే విధంగా చూడాలని సంబంధిత అదికారులను కోరారు. ముఖ్యంగా కొద్ది మంది రైతులకు అకౌంట్లో డబ్బులు పడట్లేదు అని ఇబ్బంది పడుతున్నారని, వారియొక్క సందేహాలను రైతులు ఆయా క్లస్టర్ ఏఈఓ వద్దకు వెళ్లి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. రైతులు రుణం తీసుకున్న బ్యాంకులో రైతులకు అకౌంట్ నంబర్ ఉండి ఉంటే, ఆ అకౌంట్లో డబ్బులు జమచేయబడుతాయి అని, అకౌంట్ క్లోజ్ అయినా, మారిపోయినా, ప్రభుత్వమే ఆ రైతులకు ఉన్న ఇతర అకౌంట్లలో రుణమాఫీ డబ్బులు జమచేస్తుందని, ఒకవేళ రుణ మాఫీ అయిన రైతు చనిపోతే, వారి అసలైన వారసులు బ్యాంక్ మేనేజర్ ను కలిసి సంబందిత పత్రాలు సమర్పించవలెనని తెలియజేసినారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, బ్యాంక్ అధికారులు, ఎల్‌డిఎం శ్రీధర్ ఉన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్




**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12 వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రాంకి ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సీగ కర్ణాకర్, డివిజన్ యూత్ నాయకులు కొత్తూరి భాస్కర్, కొట్టే ప్రసాద్, ఆత్మ కుమార్, బసనబోయిన అఖిల్, నాగనబోయిన రఘు తో పాటు సుమారు 30 మంది గురువారం 'ఓ' సిటీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వనా తాను చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వారందరు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పులో బిఆర్ఎస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటు వారి అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపళ్ళ రవి, భోగి సువర్ణ సురేష్, ఓని భాస్కర్, కార్యదర్శి కాశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు




## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 249వ రోజు అన్నదాన కార్యక్రమం



**వరంగల్ మట్టెవాడ, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన ముత్యాల సమ్మక్క ప్రభాకర్ దంపతులు కుమారుడు ముత్యాల లక్ష్మణ్ భార్య ముత్యాల దివ్య పుట్టిన రోజు సందర్భంగా ముత్యాల లక్ష్మణ్ సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్లో ఉన్న చిన్నారులకు 249 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సృజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవికుమార్, యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొనడం జరిగింది.






## కాకతీయ స్టీల్ బ్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, బల్దియా కమీషనర్

**ఖాజీపేట, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా బల్దియా పరిధి ఖాజీపేట లోని కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్ (సిఆర్సి) లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో కాకతీయ టిఎల్ఎఫ్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన కాకతీయ స్టీల్ బ్యాంక్ ను గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డిఎంసి రజిత రాణి, టిఎంసి రమేష్, సిఓ లు, ఆర్పి.లు తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో విస్తృతంగా వైద్య శిబిరాలు





**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** మండలంలోని మొర్రవాని గూడెం, భోదాపురం, కొండాపురం మరికాల గ్రామాల్లో వైద్య శిబిరాలు గురువారం నిర్వహించినట్లు ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి జ్వర పీడితుల వివరాలు సేకరించినట్లు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించినట్లు వివరించారు. ఈ శిబిరాల్లో ఎదిర పిహెచ్సి సిబ్బంది ఏఎన్ఎం లు, సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నట్లు వైద్యాధికారి తెలిపారు.





## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాస సంబరాలు

**-చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు అన్న**

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు లింగగిరి జిపి ల పరిధిలో ని అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో పోషణ మాసం లో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం మంజుల మాట్లాడుతూ గర్భిణీ లు పోషకాహారం తీసుకోవాలని తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే, బిడ్డ కూడా ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులలో మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత ఎంతో ఉండాలని ఆహార పలవాట్లను మార్చుకోవాలని తల్లులకు సూచించారు. ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు 6 నెలలు పూర్తయిన వెంటనే అదనపుఆహారం మొదలు పెట్టాలని ఈ క్రమంలో పరిశుభ్రతలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 3 సంవత్సరాలు పూర్తయిన వెంటనే పూర్వ ప్రాథమిక విద్యలో నమోదు చేయించాలని పిల్లలకు ఆటపాటలతో అందించే విద్య అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి, వార్డ్ మెంబర్ కల్పన, సిఏ సుధ, సిసి కట్టయ్య, అంగన్వాడి టీచర్లు లక్ష్మీబాయి, దేవమ్మ, విజయ, యాకలక్ష్మి, పూల, సాంబలక్ష్మి, వనిత, రమా, కృష్ణవేణి, వినోద, రజిత, ఆశ, విఓ మెంబర్స్ భాగ్య, శారద తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.





# "ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం"25న

**-ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం" సెప్టెంబర్ 25**

**-"ఆరోగ్య ప్రపంచానికి ఫార్మసిస్టు కీలకం"**

**-ప్రపంచ మానవాళి మనుగడ కొనసాగాలంటే ఫార్మసీ నిపుణుల ఆవశ్యకత అత్యంత అవసరం.**

**-తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్**



**వరంగల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** ఈ భూమండలంలో మనిషి జీవిత కాలంలో ఏదో ఒక టైం లో రోగాల భారిన పడడం జరుగుతుందనేది నిజం మనిషి రోగాల బారిన పడినప్పుడు అట్టి రోగాలు నయం కావడానికి ఔషధాలు అత్యంత కీలకం, అట్టి ఔషధాలను తయారు చేసే నిపుణుడే ఫార్మసిస్ట్. కరోనా మహమ్మారి భారిన పడి ప్రపంచంలోని కోట్లాదిమంది ప్రజలు విలవిల్లాడుచూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని లక్షలాది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సందర్భంగా ఫార్మసిస్ట్ లు వ్యాక్సిన్స్ తయారు చేయడం ఆ వాక్సిన్స్ కోవిడ్ భారిన పడిన కోట్లాది ప్రజల ప్రాణాలు నిలబెట్టిన వారు ఫార్మసిస్ట్ లే. ఫార్మసిస్టులు ప్రాణ రక్షకులు. పేషెంట్లకు సరి అయిన మోతాదులో ట్రీట్మెంట్ ఎలా ఇవ్వాలో తెలిసినటువంటి వైద్య ప్రయోక్త. ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా 1948 సంవత్సరంలో పార్లమెంటులో చట్టం చేయబడింది. ఫార్మసిస్టుల పర్యవేక్షణలో మాత్రమే మందులు పంపిణీ చేయాలని, కానీ ఫార్మసిస్టులకు మనదేశంలో సరైన గుర్తింపు ఇవ్వక పోవడం వల్ల వారి సేవలు వినియోగించుకోకపోవడం వల్ల పేద ప్రజలకు సరైన వైద్యం అందకపోవడం వల్ల యేటా లక్షలాది ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఆరోగ్యం పది కాలాలపాటు పదిలంగా ఉండాలంటే ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకం. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న కొత్త కొత్త రోగాలకు దానికి తగ్గట్లుగా వైరస్లను దృష్టిలో ఉంచుకొని కొత్త ఔషాదాలు తయారు చేయడం, నివారణ మార్గాలను కనుగొనడంలో ఫార్మసిస్టుల పాత్ర చాలా కీలకమైనది. ప్రపంచ దేశాలకు ఏమాత్రం తీసుపో కుండా నూతన ఔషధాలు ఆవిష్కరణలో మన ఫార్మసిస్టుల పాత్ర చాలా కీలకమైనది. ఔషధాల తయారీ, వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలను నిలువ చేయుట, వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగం విధానం పట్ల తగిన సూచనలు సలహాలు ఇవ్వడం, వాటి దుష్పలితాల పట్ల అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టుల పాత్ర వెల కట్టలేనిది. ఫార్మసిస్ట్ రోగికి డాక్టరు కు మధ్య వారధి లాంటివాడు. వ్యాధిని గుర్తించి తగిన మందులు సూచించేవాడు వైద్యుడు అయితే ఔషధ ఎంపిక, మోతాదు, వినియోగ విధానం సమస్తం అవగాహన కల్పించేది ఫార్మసిస్ట్ మాత్రమే. ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర పరిస్థితులలో డాక్టర్ లేనప్పుడు పేషెంట్ కు ట్రీట్మెంట్ చేసేది ఫార్మసిస్ట్ నే అని శంకర్ రావు చోహాన్ పార్లమెంట్ సబ్ కమిటీ సూచించినది.

కేంద్ర ఆరోగ్య శాఖ జాతీయ ఆరోగ్య విధానం 2017 లో ఫార్మసిస్టుల విశిష్టతను గుర్తించింది. అజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతన ఏర్పాటైన స్టడీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కమిటీ చిన్నపాటి వైద్యశాలలో కూడా ముగ్గురు ఫార్మసిస్టులు ఉండాలని 1966 సం. లోనే సిఫారసు చేసింది.

అభివృద్ధి చెందిన దేశాలైన జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, యూరోపియన్ దేషాల్లో, సౌదీ అరేబియా దేశంలో ఫార్మసిస్టులకు పెద్దపీట వేస్తున్నారు. ఆయా దేశాల వైద్యులు పరీక్షల అనంతరం వ్యాధిని గుర్తించి ఆ వ్యాధికి పలానా మందు అని నిర్ధారణ చేస్తాడు. ఆ వ్యాధికి ఏ ఔషధం సరిపోతుందో అది ఏఏ సమయాలలో ఎంత మోతాదులో ఏ విధంగా వినియోగించాలో రోగికి ఫార్మసిస్టు మాత్రమే సూచిస్తాడు. కొన్ని యూరప్ దేశాల్లో రోగి వ్యాధిని గుర్తించి ఔషధాన్ని సిఫారసు చేసే అధికారం ఫార్మసిస్టుకే ఉన్నది. కానీ మనదేశంలో ఫార్మసిస్టుల సేవలు సరి అయిన రీతిలో ప్రభుత్వాలు వినియోగించుకోవడం లేదు. ఔషధం లేకుండా చికిత్స లేదు.ఔషధ సృష్టికర్తలు ఫార్మసిస్టులు అన్న నిజాన్ని ప్రపంచం గుర్తించాలి. మానవాళి మనుగడకు ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకము. ఈ విషయాలు ప్రభుత్వానికి గుర్తు చేయడానికి "ఇంటర్నేషనల్ ఫార్మసూటికల్ ఫెడరేషన్" ప్రతి సంవత్సరం కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం 25, సెప్టెంబర్, 2023 తీమ్ "ఫార్మసిస్ట్ స్ట్రెంతేనింగ్ హెల్త్ సిస్టమ్స్".(ఫార్మసిస్ట్ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం) తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ప్రపంచానికి ఆరోగ్యాన్ని ప్రసాదించేది ఫార్మసిస్ట్ ...

మన దేశంలో ఫార్మసిస్టులను ప్రభుత్వాలు గుర్తించడం లేదు.

మన తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఫార్మసిస్టుల కు సరి అయిన గుర్తింపు ఇవ్వకపోవడం, అతి తక్కువ వేతనాలు ఇచ్చి ఫార్మసిస్టులతో పనిచేయించు కోవడం, ఫార్మసిస్టులకు వారి సర్వీసులో మినిమం ప్రమోషన్లు లేకపోవడం, 1985 సం.లో జనాభా ప్రాతిపదికన ఫార్మసిస్టుల నియామకం జరిపినారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ విపరీతమైన జనాభా పెరిగిన కూడా 38 సం.ల క్రితం ఉన్న మాదిరిగానే ఇప్పుడూ ఒక్క ఫార్మసిస్ట్ చేతనే పని చేయించుకుంటున్నారు.

ఫార్మసిస్టులు విపరీతమైన పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారు. గత 30 సంవత్సరముల నుండి ఫార్మసిస్టులకు వేతనాలు తగ్గుతూ వస్తున్నవి. ఫార్మసిస్టులకు ఇతర రాష్ట్రాల్లో ఫార్మసీ ఆఫీసర్లు గా అధికారికంగా ప్రభుత్వాలు గుర్తించినవి. తేది 19.09.2023 రోజున ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్( %ూ×మీూ%) న్యూ ఢిల్లీ వారు కుడా ఫార్మసిస్ట్ లను ఫార్మసీ ఆఫీసర్ గా గుర్తిస్తూ ఉత్తర్వులు ఇచ్చినారు, హర్యానా, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్ సహ చాలా రాష్ట్రాల్లో ఫార్మసిస్ట్ లను ఫార్మసీ ఆఫీసర్లు గా మారుస్తూ అధికారిక ఉత్తర్వులు ఇచ్చినారు. మన రాష్ట్రంలో కూడా ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లు గా గుర్తిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి. ఫార్మసిస్టులు పారామెడికల్ పరిధిలోకి రారు ఫార్మసిస్టులో బ్రాంచ్ వన్ మెడికల్ పరిధిలోకి వస్తారు. ఫార్మసిస్టులకు రాష్ట్రస్థాయిలో సెపరేట్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలి. ఇన్ సర్వీస్ ఫార్మసిస్టులకు డ్రగ్ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనలిస్టు, డైటీషియన్ పోస్టులలో 30 శాతం కోటా కేటాయించాలి. అన్ని స్కీమ్స్ ల ద్వారా, అన్నీ ఏజెన్సీ ల ద్వారా పని చేస్తున్న ఫార్మసిస్టులందరికీ కూడా వైద్యులతో సమాన వేతనాలు ఇవ్వాలి. ఫార్మసిస్టులందరినీ కూడా రెగ్యులర్ చేయాలి. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి. 33 జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఫార్మసీ సూపర్వైజర్లను నియమించాలి.

## ఎమ్మెల్యే నరేందర్‌కు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికిన కాలనీ ప్రజలు







**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా 37 వ డివిజన్ గిరిప్రసాద్ నగర్, ఎంఎం నగర్ ప్రాంతలలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యల పరిష్కారానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కాలనీ ప్రజలు బొట్టు పెట్టి పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, మైనార్టీ నాయకుల ఉల్ఫత్, డివిజన్ ముఖ్య నాయకులు, కాలనీల పెద్దలు ఉన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు దొంతి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** అమీనాబాద్ గ్రామానికి చెందిన అమ్మ రజిత-చిరంజీవి దంపతుల కూతురు అక్షయ నూతన వస్త్ర, ఫలలంకరణ వేడుక కి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సర్పంచులు సిద్దేన రమేష్ తప్పేట రమేష్, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కత్తి కిరణ్ గౌడ్, కిసాన్ సెల్ మండల అద్యక్షులు సంపత్ రెడ్డి, సర్పంచ్ భద్రు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు బండి హరీష్, ఉప సర్పంచ్ లింగస్వామి, శంకరం తండా, పత్తి నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్, రవి నాయక్, స్వామి, బుర్రి మోహన్, మండల బాస్కర్, దామోదర్ రెడ్డి, బండి దిలీప్, కుమార్, రఘు, అమ్మ ఐలయ్య, వార్డ్ సభ్యులు స్వరూప లింగమూర్తి, వంశీ కృష్ణ, రేవతి దామోదర్, చీర అశోక్, లలిత శంకర్, హైమ సుధాకర్, రాణి సారయ్య, కో ఆప్షన్ సభ్యులు దయ్యాల సాంబయ్య, సౌరబ్ సదయ్య, సౌరబ్ రమేష్, బుర్రి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ



**వాజేడు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం 2023 - 2024 సంవత్సరానికి గాను మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం వాజేడు మండలంలో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. కాగా మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోగల చెరువుల కుంటల రైతులకు 100 శాతం సబ్సిడీతో గల చేప పిల్లలను సర్పంచ్ నరేష్ కుమార్ పంపిణీ చేశారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

### -సోమనపల్లి సర్పంచ్ మహేష్ యాదవ్



**టేకుమట్ల, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రామా దేవేందర్ బాపమ్మ రామ దుర్గమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని సోమనపల్లి గ్రామ సర్పంచ్ మహేష్ యాదవ్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీయొక్క కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు అందజేశారు

# సిపిఎం పార్టీ పై ఆరోపణలు చేయటం సరైందికాదు

### -సిపిఎం జిల్లాకమిటి సభ్యులు గ్యానం వాసు



**వాజేడు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** ఏజెన్సీలో గిరిజన చట్టాలను నిరుగారుస్తున్నాం అని చట్టాలను తుంగలో తొక్కి గిరిజనేతరులకు వత్తాసు పలుకుతూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నట్లు ఏఎస్యు రాష్ట్ర అధ్యక్షులు దబ్బాకట్ల సుమన్ ఆరోపణలు చేయటం సరైంది కాదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గ్యానం గురువారం గుడిసెల పోరాట స్థలాన్ని సందర్శించి మాట్లాడారు. వాజేడు మండల రెవిన్యూ సరిహద్దులో సర్వే నే 11 లో గిరిజన గిరిజనేతర పేదలు ఇంటి జాగా కోసం గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుంటే పేద ప్రజల పోరాటాన్ని చూసి తట్టుకోలేక సుమన్ ఆరోపణలు చేస్తున్నారు అని ఈ గుడిసెలా పోరాటానికి వాజేడు మండల పరిధిలో ఉన్న గిరిజన, గిరిజనేతర పేదలు మాత్రమే వస్తున్నారు తప్ప వెంకటాపురం, ఏటూరునాగారం మండలాలు రావటం లేదని పోరాటనికి వచ్చే ప్రజలు ఎక్కడి వాళ్ళు అనేది తెలుసుకోకుండ తప్పుడు ప్రచారం చేయటం సరైంది కాదని వారు అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో ఆదివాసుల హక్కుల కోసం పనిచేసిన, పోరాడిన ఏకైక పార్టీ సిపిఎం మాత్రమే అని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో ప్రజలు ఇప్పటికి ఎక్కుసార్లు ఎమ్మెల్యే సిపిఎం అభ్యర్థులను గెలిపించారాని, ఆదివాసుల హక్కులకోసం 1/70 చట్టాల సవరణలు జరపాలి అని చుసిన ప్రతి సందర్భంలో అడ్డు పడింది సిపిఎం ఎమ్మెల్యే కుంజా బొజ్జి, సున్నం రాజయ్య లు మాత్రమే అని అన్నారు. అవగాహన రాహిత్యంతో మాట్లాడటం సరైంది కాదని సిపిఎం పార్టీ నీ కానీ సిపిఎం చేసే పోరాటాన్ని కానీ విమర్శించే హర్హత సుమన్ కు లేదని అన్నారు. సిపిఎం నాయకులు చట్టాల ఉల్లంఘనకు పాల్పడ్డట్లు, చట్టాలకు విరుద్ధంగా ఎక్కడైనా భూమి సంపాదించుకున్నట్లు చూపించాలని దుయ్యబట్టారు. సుమన్ నీకు సిపిఎం పార్టీ పట్ల అవగాహనా లేదు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావుద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు బచ్చల కృష్ణబాబు, జెజ్జరీ దామోదరు తోలేం ముత్తయ్య, బచ్చల సౌమ్య, కారం బులక్ష్మి, పాయం కుమారి, జెజ్జరీ ఆదినారాయణ తదితరలు పాల్గొన్నారు

# వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టకపోతే బిజెపి పార్టీతో యుద్ధమే

### -ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ఇంచార్జ్ కొంపెల్లి అంబేద్కర్ మాదిగ



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఇంచార్జ్ కర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బచ్చన్నపేట మండల ఇంచార్జ్ కొంపెల్లి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుత జరుగుతున్నటువంటి పార్లమెంటు సమావేశాలలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. బిజెపి అత్యవసర పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే బిజెపికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని వారు హెచ్చరించారు అన్ని సభలలో మాదిగల ఆకాంక్ష అయినటువంటి వర్గీకరణ చేస్తామని హామీలు ఇచ్చినటువంటి బిజెపి నాయకులు ఇప్పుడు ఒత్తిడి తీసుకురాకపోవడం అనేది శోచనీయం కావున వెంటనే వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో కనుక ప్రవేశ పెట్టకపోతే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఏ జిల్లా కార్యదర్శి అల్వాల్ రాజు, ఎంఎస్ పి జనగామ జిల్లా నాయకులు అల్వాల నర్సింగారావు, ఎంఎస్పి మండల నాయకులు నల్ల శ్రీనివాస్, పాకాల కుమారస్వామి, నల్ల అంజయ్య మాదిగ, తుడుం రాజు, అల్వాల అనిల్, పాకాల కుమారస్వామి, అల్వాలస్వామి, బవండ్లపల్లి బాలరాజు, కర్రీ అల్వాల మనేపల్లి భూమయ్య, రాజయ్య, అల్వాల అజయ్, కర్రె బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# మిలాద్-ఉన్-నబి ర్యాలీ ఈనెల 28కి వాయిదా




**వరంగల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరోమారు మతసామరస్యాన్ని చాటుకుంటూ మిలాద్-ఉన్-నబి పండుగ ర్యాలీని 28 వ తేదీకి వాయిదా వేస్తున్నట్లుగా ట్రై సిటీ ముస్లిం మత పెద్దలు నిర్ణయించారు. ఈ నెల 27 వ తేదీన వినాయక నిమర్జనంతో పాటు ముస్లిం సోదరులు సంబంధించిన మిలాద్-ఉన్-నబి పండుగ కావడంతో ఇరు మతాలకు చెందిన పండుగలు ఒకేరోజు రావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి అధ్వర్యంలో ట్రై సిటీ చెందిన ముస్లిం మత పెద్దలతో ఆత్మీయ సమావేశాన్ని గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపితో ముస్లిం మత పెద్దలు చర్చించిన అనంతరం. వినాయక నిమర్జనంతో పాటు మిలాద్-ఉన్-నబి పండుగ ఒకే రోజున రావడంతో హిందు, ముస్లిం మతస్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురి కావద్దనే ఉద్యేశంతో పాటు మత సామరస్యాన్ని కాపాడం తమ వంతు బాధ్యతగా గుర్తించిన ముస్లిం మత పెద్దలు 27వ తేదిన నిర్వహించాల్సిన మిలాద్-ఉన్-నబి పండుగ ర్యాలీని మరుసటి రోజున అనగా ఈ నెల 28 వ తేదిన మధ్యాహ్నం నుండి నిర్వహిస్తున్నట్లుగా ప్రకటించినట్లుగా సెంట్రల్ డిసిపి తెలియజేసారు. ఈ సందర్భంగా మత సామరస్య పరిరక్షణకై ర్యాలీ వాయిదా వేసుకున్నందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనర్ ముస్లిం మత పెద్దలను అభినందించారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు కాజీపేట దర్గా పీఠాధిపతి సయ్యద్ గులాం అప్జల్ బియబాని ( కుస్రూపాషా), మండిబజార్ కు చెందిన జార్ఫూల్ల అబిదీన్, మట్టెవాడ, సుబేదారి ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, షూకూర్తో పాటు, ట్రై సిటికి చెందిన ప్రముఖ మస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్పందించకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల, ఎంపీల భరతం పడతాం





**-ప్రవేట్ యూనివర్సిటీలు ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి కావాలా....**

**-నిరుపేద విద్యార్థులు ఉండే కాకతీయ యూనివర్సిటీ కావాలా..**

**-కాకతీయ యూనివర్సిటీ వీసీ ని వెంటనే తొలగించాలి**

**-ఎమ్మెల్సీ పల్లా దిష్టిబొమ్మ దహనానికి యత్నం**

**జనగామ, సెప్టెంబర్ 21, మనం ప్రతినిధి :** కాకతీయ యూనివర్సిటీ లోని పీహెచ్డి కేటగిరి 2 లో జరుగుతున్నటు వంటి అవినీతిని అక్రమాలపై ప్రభుత్వం స్పందించకపోతే స్థానికంగా ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల భరతం పడతామని ఏబివిపి శాఖ హెచ్చరించింది. ప్రశ్నించిన విద్యార్థులను పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని జనగామ చౌరస్తాలో ఏబివిపి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నం చేశారు. పోలీసుల రంగప్రవేశంతో దిష్టిబొమ్మ దహనం విఫలయత్నం అయింది. అనంతరం ఉమ్మడి జిల్లా విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో గత 15 రోజులుగా కాకతీయ యూనివర్సిటీ లో పీహెచ్డి కేటగిరి 2 లో అవినీతి అక్రమాలు జరిగి నాయి అని చెప్పి ప్రశ్నించినటువంటి విద్యార్థులని టాస్క్ ఫోర్స్ ఆఫీస్ తీసుకపోయి పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ తీసుకొని విద్యార్థుల పైన దాడి చేయడానికి నిరసిస్తూ విసి రిజిస్టర్ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మేల్కోవాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ రిజిస్టర్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్నేహితుడైనటువంటి వీసీ రమేష్ 10 సంవత్సరాల అనుభవం లేకుండా వీసీ కావడం అతని స్నేహితుడు అయిన పళ్ళ రాజశేఖర్ రెడ్డి ప్రధాన కారణం కాబట్టి అర్హత లేని వీసీ లను నియమాకం చేయడం వల్ల ఈరోజు యూనివర్సిటీలు మొత్తం భ్రష్టు పట్టిపోయి ప్రభుత్వ యూనివర్సిటీలను ప్రైవేట్ యూనివర్సిటీ లాగా అనురాగ్ యూనివర్సిటీగా మార్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇందుకుగా పల్లా రాజేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసే ప్రయత్నంలో పోలీస్ లతో తొప్పులాట జరిగింది అని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు స్పందించకపోతే వారి భరతం కూడా పడతామని విద్యార్థి ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని ఏబివిపి హెచ్చరింస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి, పగిడిపల్లి కార్తీక్, పెండ్లి అరవింద్, నవీన్, ఆవుల మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను డిమాండ్**



**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** వెంకటాపురం మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని గురువారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు గ్రామాల్లో చిన్నపిల్లలకు విద్యా, బుద్ధులు నేర్పుతూ వారి ఆలనా పాలన చూస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని ప్రజలలో తీసుకెళ్తూ వాటిని అమలు చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా గత 48 సంవత్సరాల నుంచి గ్రామాలలో చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో చేదోడు, వాదోడుగా ఉంటూ సేవలు చేస్తున్నారని అన్నారు. అంగన్వాడీల సమస్యల్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, వీరికి కనీస వేతన చట్టం ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంతేకాకుండా, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వీరికి పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ నాయకులతో చర్చలు జరిపి వీరి సమస్యలపై సానుకూల స్పందన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వీరి సమస్యల్ని పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. అంగన్వాడీలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వీరు చేసే సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు అంగన్వాడీలు వారి కుటుంబాలు చాలీ, చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని అందుకనే వీరికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అర్హులైన అంగన్వాడి ఉద్యోగులను సూపర్వైజర్లుగా పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటి మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఇరుప శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుండమల్ల ప్రసాదు అంగన్వాడి నాయకులు మీనా కుమారి. అరుణ కుమారి, బి నాగవీర వెంకట కృష్ణకుమారి, సడాలు, భిక్షావతి, సరిత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు

## ధార్మిక భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా నిర్మించినటువంటి వరంగల్ జిల్లా ధార్మిక భవన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, పంచాయితీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ లకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, సహచర ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీ, మేయర్, కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి నరేందర్ పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరున్ని దర్శించుకున్న జెఎస్ఆర్

**-గణపయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి**

**-సురేందర్ రెడ్డి**



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవర పల్లి మండలంలో పలు మండపాల్లో కొలువు దీరిన గణనాథ్ లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జెఎస్అర్) దర్శించుకున్నారు. ముందుగా కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కొత్తకొండ గ్రామంలో కమాన్ దగ్గర కొలువు తీరిన గణనాథుని దర్శించుకున్నారు. అనంతరం ధర్మారం గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముస్తఫాపూర్, గొల్లపల్లి, ఎర్రబెల్లీ, ముల్కనూర్, కొత్తపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండాపాల్లో విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నన్ను ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గణపతి నవరాత్రులను ఇంత ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న యువత, నిర్వాహకులను అభినందించారు, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు, రైతులు పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వి రాజ్ గౌడ్, గొదాల సంపత్, శ్రీరామోజు శ్రీనివాస్, ఉప్పుల కుమార్, దిలీప్, వేణు, రంజిత్, సదానందం సాయి, అరుణ్, నందం, దయాకర్, అక్షయ్, వీరన్న, వికాస్, రాజ్ కుమార్, రాజేష్, రవి కుమార్, మోహన్, రమేష్, శ్రీనివాస్, వరుణ్, నవీన్, వినోద్, బీజేపీ నాయకులు కార్యకర్తలు భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యాధికారి సూపరింటెండెంట్ కలిసిన పెద్దపెల్లి జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు ఇజ్జగిరి సకేత్

**కమాన్‌పూర్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** పెద్దపల్లి జిల్లాలోని కలెక్టరేట్ సమీపంలోని డీఈవో కార్యాలయంలో డివో సూపరింటెండెంట్ సురేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కొన్ని ప్రైవేట్ పాఠశాలలో పై చర్చించడం జరిగింది అధిక సంఖ్యలో ఫీజులు చెల్లించుకుంటున్న పాఠశాలలను వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందని అదేవిధంగా ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీ మరియు కొన్ని ప్రైవేట్ పాఠశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ గురించి చర్చించి అదేవిధంగా ఇన్స్పెక్షన్ కోసం పూర్తి మద్దతు అందిస్తానని అనారు.

## వాలిబాల్ పోటీలలో రాణించిన విలాసాగర్ హై స్కూల్ బాలికలు

**కరీంనగర్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :**కరీంనగర్ , సెప్టెంబర్ 21 జిల్లాస్థాయి వాలీబాల్ స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ (ఎస్ జి ఎఫ్ )ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల లో నిర్వహించిన వాలీబాల్ అండర్- 14 లో బోయిన్ పల్లి మండలం విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలిక విద్యార్థులు రెండవ స్థానంలో రాణించారు. మొదటి స్థానం ఎల్లారెడ్డిపేట కైవసం చేసుకోగా, రెండో స్థానాన్ని విలాసాగర్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. తనదైన శైలిలో విద్యార్థులు అత్యంత ప్రతిభను వాలీబాల్ పోటీల్లో బాలికలు ప్రదర్శించి రెండవ స్థానంలో నిల్వడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోలుగం శ్రీనివాస్ ,పిఇటి టి.మధుకర్ రెడ్డి,ఉపాధ్యాయులు ఎం. రాజిరెడ్డి ,శోభారాణి, మధు, వెంకట హనుమాన్, రాధిక, జగన్, వసుంధర, మోహనకృష్ణ తదితరులు విద్యార్థులను అభినందించారు.

# ధార్మిక భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి





**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ లో 4 కోట్ల 60 లక్షల వ్యయంతో ఆధునాతనంగా నిర్మించిన ధార్మిక భవనాన్ని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నరేందర్, కలెక్టర్ సిక్తా పట్నాయక్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.





# 34వ డివిజన్‌లో పోషణ మాసం కార్యక్రమం







**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** 34 వ డివిజన్ లోని అంగన్వాడి సెంటర్ల పరిధిలో గురువారం పోషణ మాసం కార్యక్రమం జరిగింది. కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అధ్యక్షతన సిడిపిఓ విశ్వజా పర్యవేక్షణలో లక్ష్మినగర్ సెక్టార్ సూపర్వైజర్ ఎం రమాదేవి సమక్షంలో అక్షర అభ్యాసాలు, అన్న ప్రసన్న, సీమాంతలు, పోషకహారం మిల్లెట్లు ఉపయోగాలు బాలామృతం వలన పొందే లాభాలను 1000 రోజులు వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, ఏరియా తల్లులు, పిల్లలు, ఆయలు పాల్గొన్నారు...









# అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో బాగంగా ఇటీవల 35,37వ డివిజన్లో అన్ని శాఖల అధికారులతో కలిసి ఇంటింటికి సందర్శించి, కాలనిలలోని సమస్యల పరిష్కారానికి పూనుకున్న విషమం విదితమే. అందులో బాగంగా రెండు డివిజన్లో పర్యటన పూర్తయిన సందర్భంగా గురువారం కుడా కార్యాలయంలో ఆర్ అండ్ బి డిఈ, ఏఈ, ఈఈ, జిడబ్ల్యూఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ, ఈఈ, డిఈ, ఏఈ లతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలనీ లలో తిరిగుతున్న సందర్భంగా రోడ్లు, డ్రైనేజి, మంచి నీటి సమస్యలపై అధికారులు నోట్ చేసుకున్న వివరాలను అన్నింటిపై సుదీర్ఘంగా చర్చించి కాలనీ సమస్యల పరిష్కారానికి త్వరగతిని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు హాజరయ్యారు





# విఘ్నేశ్వరుడి సన్నిధిలో అన్నదానం



**వాజేడు, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** అన్నదానమే మహా దానంగా భావించి పసుపులేటి సూర్య లక్ష్మి వారి కుటుంబ సభ్యులు వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమమును గురువారం వాజేడు మండలం, జగన్నాధపురం గ్రామంలో నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు సతీష్, ద్యాని, అఖిల్, నగేష్, తరుణ్, రాకేష్, అనురాగ్, ఆదర్శ్, మనోహర్, బంటి, బన్నీ, అభి, వెంకటేష్, వంశీ, శేషు కుమార్, సహకారంతో కార్యక్రమం నిర్వహించగా అన్నదానమును స్వీకరించిన ప్రజలు సూర్యలక్ష్మి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.